శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## లక్ష రూపాయలు దాటిన నగదు లావాదేవీలపై బ్యాంక్ అధికారులు నివేదిక ఇవ్వాలి



**నెల్లూరు అర్బన్,మార్చి19,ప్రభాతవార్త** జిల్లాలో సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో లక్ష రూపాయాలు దాటిన నగదు లావాదేవీలపై బ్యాంక్ అధికారులు నివేదిక ఇవ్వాలని జిల్లా కలెక్టర్ హరినారాయణన్ అన్నారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో ఎన్నికల సందర్భంగా బ్యాంకు అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాజకీయ పార్టీల అభ్యర్థులు నామినేషన్లు వేసిన నాటినుండి తరచుగా వారి ఖాతాలను పరిశీలించాలన్నారు. ఎన్నికల్లో పోటీచేసే రాజకీయపార్టీల అభ్యర్థు లకు కొత్త బ్యాంక్ ఖాతాలను ప్రారంభించాలన్నారు. అలాగే 10లక్షలపె బ్యాంకుల్లో జరిగిన లావాదేవీలపై జిల్లాఎన్నికల అధికారికి నివేదికలు ఇవ్వాలన్నారు. ఒకే ఖాతా నుండి పలుసార్లు నగదు లావాదేవీలు జరిగిన ఖాతాలను పరిశీలించాలన్నారు. బ్యాంకుల నుండి ఏటీఎంకు రవాణా చేసే నగదు వాహనాలకు క్యూఆర్‌కోడ్ ఇవ్వాలన్నారు. అనుమానాస్పద లావాదేవీలపై బ్యాంకు అధికారులు ప్రతిరోజూ నివేదిక ఇవ్వాలని ఆయన అన్నారు. ఈ సమావేశంలో లీడ్‌డిస్ట్రిక్ మేనేజర్ ప్రదీప్, ఎన్నికల ఖర్చు మానిటరింగ్ నోడల్ ఆఫీసర్ విద్యాసాగర్, బ్యాంక్ అధికారులు తదితరులు పాల్గొన్నారు

## ఎన్నికల ప్రవర్తన నియమావళి పటిష్టంగా అమలయ్యేలా చూడండి



నెల్లూరు కార్పొరేషన్, మార్చి 19, ప్రభాతవార్త: సార్వత్రిక ఎన్నికల ప్రక్రియలో భాగంగా నగర నియోజకవర్గం 117 పరధిలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి పటిష్టంగా అమలయ్యేలా అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని రిటర్నింగ్ అధికారి వికాస్ మర్మత్ కోరారు. నెల్లూరు నగరపాలక సంస్థ కార్యాలయం కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల సిబ్బందితో సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారి మాట్లాడుతూ ప్రస్తుతం నియోజకవర్గ పరధిలో ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉన్నందున ఎన్నికల సంఘం ఆదేశాలు మేరకు, జిల్లా ఎన్నికల అధికారి సూచనలను పాటిస్తూ రాజకీయ పార్టీల ప్రచార హోర్డింగులు, ఫ్లెక్సీలు, ఇరత ప్రచార మాధ్యమాలను అనుమతులు లేకుండా ప్రదర్శించారని తెలియజేశారు. ఎన్నికల నిబంధనల మేరకు పోలింగ్ కేంద్రాలకు 200 మీటర్ల పరధిలో రాజకీయ పార్టీల కార్యాలయాలు ఏర్పాటు చేయరాదని స్పష్టం చేశారు. అనుమతులకు మేరకు మాత్రమే ప్రచార కార్యక్రమాలు నిర్వహించుకోవాలని సూచించారు. సమావేశంలో భాగంగా వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సందేహాలను రిటర్నింగ్ అధికారి నివృత్తి చేశారు. ఎన్నికల ప్రక్రియ ఆద్యంతర ప్రశాంతమైన వాతవరణంలో ముగిసేలా, వోటరులంతా స్వేచ్ఛగా తమ వోటు హక్కును వినియోగించుకునేలా అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని రిటర్నింగ్ అధికారి కోరారు. ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ ప్రతినిధులు పి.నారాయణ, పి.రూప్ కుమార్ యాదవ్, టి.అనురాధా, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రతినిధులు వి.మహేష్, బీజేపీ ప్రతినిధులు ఎమ్.రాధాకృష్ణ, నవీన్, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధులు టి.బాల సుధాకర్, బి.ఎస్పీ ప్రతినిధులు శరత్ కుమార్, సిసిఎమ్ కె.శ్రీనివాసులు, సిపిఐ మున్నా, ఎన్నికల విభాగం ఏ.ఆర్.ఓ లు శర్మద, దేవి కుమారీ, వేణు, ఏ.ఈఆర్.ఓ వెంకటేశ్వరరావ్, ప్రసాద్ రావు, టి.పిఆర్.ఓ ప్రసాద్ సింగిల్ విండో టీం, ఎమ్.సి.సి.టీం, ఎన్నికల సిబ్బంది చక్రపాణి, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజలు చూపుతున్న ఆదరణ చూస్తే గెలిచినంత సంతోషంగా ఉంది



**కావలి రూరల్, మార్చి 19 ప్రభాత వార్త** ప్రజలు మాపై చూపిస్తున్న ఆదరణ, ఆప్యాయతను చూస్తుంటే రానున్న ఎన్నికలలో కావలి నియోజకవర్గ నుండి ఇండిపెండెంట్ అభ్యర్ధిగా పోటీ చేస్తున్న పిఎస్ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ అధినేత పసుపులేటి సుధాకర్ గెలిచినంత ఆనం దంగా వుందని పసుపులేటి సుధాకర్ సతీమణి పసుపులేటి సుగుణమ్మ తెలిపారు. కావలి పట్టణ పరిధిలోని 11వ వార్డులో టీం పసుపులేటి ఆ వార్డు ఇన్‌చార్జ్ మైనంపాటి జగదీష్ ఆధ్వర్యంలో పసుపులేటి సుగుణమ్మ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కావలి నియోజకవర్గంలో ఇండిపెండెంట్ అభ్యర్ధిగా పోటీ చేస్తున్న పసుపులేటి సుధాకర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఇంటింటికి వెళ్లి విజ్ఞప్తి చేశారు. పసుపులేటి సుధాకర్ స్వీయ నిధులతో కావలి నియోజ కవర్గాన్ని అభివృద్ధి చేయనున్న మేనిఫెస్టోను అందజేసి ఓటు వేయాలని అభ్యర్ధించారు. ఈ సందర్భంగా పసుపులేటి సుగుణమ్మ మాట్లాడుతూ గత పది సంవత్సరాల నుండి కావలి నియోజకవర్గంలో పిఎస్ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ ద్వారా కరోనా సమయంలో అయితేనేమి వంద కోట్ల రూపాయలతో ఎన్నో సేవా కార్యక్ర మాలు, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి నియోజకవర్గ ప్రజలకు చేరువకావడం జరిగిందన్నారు. పసుపులేటి సుధాకన్‌ని గెలిపిస్తే మేనిఫెస్టోలోని హామీలన్నింటిని సొంత నిధులతో అమలు చేసి కావలి నియోజకవర్గాన్ని దేశంలోనే నెంబర్ వన్‌గా తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు. కావలి నియోజకవర్గంలో ఎక్కడికి వెళ్లినా ఆప్యాయంగా ఆదరిస్తున్నారని ఎన్ని కోట్లు వున్నా కూడా ఇటువంటి ఆప్యాయత రాదన్నారు. ఈ ఉత్సాహంతో ఎమ్మెల్యేగా పసుపులేటి సుధాకర్‌ను గెలిపించుకొని కావలి నియోజకవర్గాన్ని అభివృద్ధిపథంలోకి నడిపించు కోవాలన్నారు. మీ అందరికి అండగా వుంటామని తెలిపారు. టీం పసుపులేటి సభ్యులు, అధిక సంఖ్యలో మహిళలు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## వైభవంగా నవకలశాభిషేకం



**కోవూరు, మార్చి 19 ప్రభాతవార్త :** కొత్తూరు గ్రామంలో వెలసి ఉన్న శ్రీ కోదండరామ స్వామి దేవస్థానంలో కుంభాభిషేకం వ మా సంప్రోక్షణ మహోత్సవాల్లో భాగంగా మంగళవారం ప్రాత:కాలమునే రుత్వికులు విజయ రాఘువాచార్యుల పర్యవేక్షణలో నవ కలశాభిషేకం, విశేషహోమం, క్షరాధివాసంకార్యక్రమాలను సాంప్రదాయబద్దంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. హోమాలు, బలిపీఠాలకుధాన్యాదివాసం, జలాదివాసం, క్షరాధివాసం కార్యక్రమాలను కన్నులపం డు వగా రుత్వికులు నిర్వహించారు. దేవస్థాన వంశ పారంపర్య ధర్మకర్తలు కాటంరెడ్డిఅనీషమ్మ, నల్లపరెడ్డి అన్నపూర్ణమ్మ, భక్తులు ఉన్నారు.

## పది పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**నెల్లూరు, మార్చి19 ప్రభాతవార్త-విద్య** జిల్లాలో లోని 176 పరీక్షా కేంద్రాల్లో మంగళవారం రెండో రోజు పది పరీక్షలు ప్రశాతంగా జరిగాయి. ఈ పరీక్షకు 28 280మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 27722మంది హాజరైయ్యారు. 558మంది గైర్హాజరైయ్యారు. అలాగే ప్రయివేట్ విద్యార్థులు 490 మంది హాజరు కావాలి ్స ఉండగా కేవలం 105 మంది హాజరైయ్యారు. కాగా నగరంలోని 10 పరీక్షలు జరుగుతున్న మూలాపేటలోని లిటిల్ ఏంజల్స్ ,ఏనుగు సుందరరామిరెడ్డి పాటశాలల పరీక్షా కేంద్రాలను జిల్లా కలెక్టర్ ఎం.హరినారాయణన్ తనిఖీచేశారు. విద్యార్థులు పరీక్షలు రాస్తున్న తీరు, అధికారులు వారికి కల్పించిన సౌకర్యాలు, తదితర వాటిని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతు విద్యార్థులు అందరూ ప్రశాంతంగా పరీక్షలు రాసేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయటం జరిగిందని పేర్కొన్నారు. అలాగే వేసవి తాపం పెరుగుతున్న దృష్ట్యా అన్నీ కేంద్రాల్లో మంచినీటి వసతితోపాటూ వైద్యశాఖను సమన్వయం చేసుకుని ఓఆర్ఎస్ ప్యాకెట్స్, అత్యవరస వైద్య సదుపాయం అందిచేందుకు చర్యలు చేపట్టాలన్నారు. పరీక్షలు జరుగుతున్న సమయంలో విద్యుత్ కు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు, ఎంఈఓ తిరుపాలు తదితరులు పాల్గొన్నారు.

## సర్వేపల్లిలో టిడిపికి అభ్యర్ధి కరువు : మంత్రి కాకాణి



**పొదలకూరు మార్చి 19 ప్రభాతవార్త** రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ వివిధ జాబితాలు విడుదల చేసినప్పటికి నెల్లూరు జిల్లాలో సర్వేపల్లికి మాత్రం టిడిపి పార్టీకి అభ్యర్ధి కరువు అయ్యాడని రాష్ట్ర వ్యవసాయశాఖామంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఎద్దేవ చేశారు. పట్టణంలో బుధవారం పార్టీకార్యాలయం ప్రారంభించేందుకు వచ్చిన ఆయన మీడియాతో మాట్లాడుతు నెల్లూరు జిల్లాలో సర్వేపల్లి నియోజ కవర్గంలో వైసిపి పార్టీ బలమైనదిగా తేలడంతో తనపై పోటీకి అభ్యర్థులు కరువైయ్యారని అందుకే తెలుగుదేశం విడుదల చేసిన జాబితాలలో సర్వేపల్లి నియోజకవర్గం మాత్రం లేదని సోమిరెడ్డికి ఇది ఎంత సిగ్గు చేటు అని ఆయన నిలదీశారు. సర్వేపల్లి నియోజకవర్గంలో అభివృద్ధి పనులలో సంక్షేమంలో వందశాతం పనులు పూర్తి చేశామని ఇదే మాకు ఓట్ల ఆయుదాలని కాకాణి అన్నారు. రాష్ట్రంలో టిడిపి చేపట్టిన సర్వేలో నెల్లూరు జిల్లాలో సర్వేపల్లిలో మళ్ళీమళ్ళీ సోమిరెడ్డి ఓటమి తప్పదని కాకాణి గెలుపు తధ్యమని బహిర్గతం కావడంతో జిల్లా టిడిపికి అర్థం కావడం లేదని సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డికి సీటు విషయంలో సందిగ్దంలో ఉన్నారని ఇది నిజం కాదా! సోమిరెడ్డి అని కాకాణి నిలదీశారు. అసలు చందాలు, దందాలు కిరాయి సోమిరెడ్డిగా జిల్లాలో పేరు పొందిన సోమిరెడ్డి పై పోటి చేయడం నాకు సిగ్గు చేటుగా ఉందని చాలా బాదపడుతున్నానని అన్నారు. ఆయనకు ఒక్క విషయంలో కూడా క్లారిటి ఉండదని నిన్నా మొన్నటి దాకా సైదాపురంలో మైనింగ్ అన్నాడు, అక్రమంగా దోచుకుంటున్నారని నానా హంగామా చేశారు. ఇప్పుడు అది వదిలివేశాడు. మళ్ళ మొగళ్లూరు అంటున్నాడు. సైదాపురం సంగతి ఏందో తేల్చమని అడుగుతున్నా, ముడుపులు అందాయా ! అక్రమ మైనింగ్ కాగా ! వీటిలో ఒక్క విషయం అయినా మాట్లాడు సోమిరెడ్డి ఇప్పటికే నేను ఎన్నో విషయాలు సవాళ్ళు, చాలెంజ్‌లు నిరుపణకు సిద్దం అంటు నీతో సిద్దపడ్డా నువ్వు మాత్రం అందుకు సమాధానం చెప్పడం లేదు. ముడుపులు అందితే మాట్లాడవు వేరే దగ్గర జరిగిందంటు కాలం దాట వేస్తున్నావు. ఇప్పటికైనా కిరాయి సోమిరెడ్డిగా పేరు పొందిన నువ్వు మారేందుకు ప్రయత్నించు అని సూచన ఇచ్చారు. నువ్వు నిజాయితీపరుడవు అయితే లేక పార్టీ వ్యవహారాలు ప్రజల సమస్యలపై పోరాడే వ్యక్తివైతే వాస్తవంలో 175 నియోజకర్గాలలో ప్రటించిన పేర్లలలో నీవక్కపేరే ఎందుకు లేదు ? అని కాకాణి నిలదీశారు. నాకు ఓటు వేయండి నేను అసెంబ్లీకి వెళతానని బ్రతమలాడుకుంటున్నావు. ఓటు వేసేందుకు సర్వేపల్లి నియోజకవర్గంలో ఏ ఒక్క ఓటరు సిద్దంగా లేదని ఆయన తేల్చి చెప్పాడు. జగన్‌మోహన్‌రెడ్డి చెప్పిన హామి 95 శాతం పూర్తి చేసి ఓటు వేయమని అడుగుతున్నాడు. నిబద్దతకు నిజాయితీకి అదే నిదర్శమని సర్వేపల్లిలో సోమిరెడ్డి ఏం చేశాడో చెప్పకోలేని పరిస్థితి గత ఎన్నికలకు ముందుకు చంద్రబాబు మ్యానిపెస్టు ఇచ్చి ఒక్క హామి అమలు పరచకుండా మ్యానిపేస్టు బుట్టదాఖలు చేశాడని, ప్రజలు ఎంతో విజ్ఞలనని నిశతంగా గమనించి ఓటు ఆయుదంతో గుద్ది చెబుతున్నారని నువ్వు నీనాయకులు గుర్తు ఎర గాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో మండల వైసిపి నాయకులు ,కార్యకర్తలు, కాకాణి అభిమానులు పాల్గొన్నారు.

## ప్రధానికే భద్రత కల్పించలేని వాళ్లు సామాన్యులకు రక్షణ కల్పిస్తారా



**కావలి, మార్చి 19 ప్రభాతవార్త** భారత ప్రధాని నరేంద్ర మోడీకి భద్రత కల్పించలేని అధికారులు సామాన్య ప్రజలకు రక్షణ ఎలా కల్పిస్తారని కావలి అసెంబ్లీ టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి అభ్యర్ధి కావ్య కృష్ణారెడ్డి ప్రశ్నించారు. మంగళవారం కావలి ముసునూరులోని టిడిపి కార్యాలయంలో కావ్య మాట్లాడారు. ప్రధాని నరేంద్ర మోడీ పాల్గొన్న చిలకలూరిపేట ప్రజాగళం సభ భద్రతా వైఫల్యంపై యుద్ధప్రాతిపదికన విచారణ చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. సభ భద్రతలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన పోలీస్ ఉన్నతాధికారులపై చీఫ్ ఎలక్షన్ కమీషన్ వెంటనే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. లక్షలాది మంది జనం సభకు తోసుకొస్తుంటే నియంత్రించాల్సిన పోలీసులు చోద్యం చూడటం ఏమిటని ఆయన ప్రశ్నించారు. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా బిజెపి, టిడిపి, జనసేన తొలి సభ విజయవంతమైందన్నారు. మూడు పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో సభ కిక్కిరిసిపోయి విజయవంతమైందన్నారు. అయితే ట్రాఫిక్ జామ్ వల్ల వేలాది మంది సభ వద్దకు చేరుకోలేకపోయార న్నారు. ఎపి ప్రజల కష్టాలు తనకు తెలుసునని వచ్చే ఐదేళ్ల ఎంతో కీలకమైనవని ప్రధానమంత్రి స్పష్టం చేశారన్నారు. ఎపి ప్రజలకు అండగా వుంటానని హామీ ఇచ్చారన్నారు. ఐదేళ్ల జగన్‌రెడ్డి పాలనలో అభివృద్ధి ఆగిపోయిందని అవినీతి, దోపిడీలో అధికార వైసిపి నేతలు పోటీపడ్డారని సభలో ప్రధాని స్పష్టం చేయడం జరిగిందన్నారు. ఎపి ప్రభుత్వంపై ప్రజాగ్రహం ఏ స్థాయిలో వుందో చిలకలూరిపేట సభ అద్దంపడుతుందని తెలిపారు. ఈ అరాచక పాలనకు అంతం పలుకుదామని ప్రధాని పిలుపుఇవ్వడం చెప్పుకోదగ్గ విశేషమన్నారు. ఆరోగ్యశ్రీ సహా అనేక పథకాలు కేంద్రం నిధులు ఇస్తున్నా ఎపి ప్రభుత్వం సొంత స్టిక్కర్లు వేసుకుంటూ ప్రచారం చేసుకోవడం దారుణమని ప్రధాని నూటికి నూరుపాళ్లు చెప్పడం నిజమన్నారు. జగన్‌రెడ్డి ప్రభుత్వంలో పనిచేస్తున్న కొందరు అధికారులు ఉద్దేశపూర్వకంగానే సభకు అడ్డంకులు సృష్టించేందుకు ప్రయత్నించారని ఆయన దుయ్యబట్టారు. ఎవరెన్ని కుట్రలు చేసినా టిడిపి, జనసేన, బిజెపి నేతలు, కార్యకర్తలు చిలకలూరిపేట సభను ఊహించని రీతిలో విజయవంతం చేశారన్నారు. రానున్న ఎన్నికలలో భారీ మెజార్టీతో టిడిపి, జనసేన, బిజెపి ప్రభుత్వం ఏర్పడటం ఖాయమని కావ్య కృష్ణారెడ్డి తెలిపారు.

## ఎన్నికల సిబ్బంది ట్రైనింగ్ ఏర్పాట్లను పర్యవేక్షించిన ఆర్.ఓ



నెల్లూరు కార్పొరేషన్, మార్చి 19, ప్రభాతవార్త: నెల్లూరు నగర నియోజకవర్గం-117 సార్వత్రిక ఎన్నికల సిబ్బంది శిక్షణ కోసం జరుగుతున్న ఏర్పాట్లను రిటర్నింగ్ అధికారి వికాస్ మర్మత్ పర్యవేక్షించా రు. స్థానిక డి.కె.మహిళా కళాశాలలో శిక్షణా తరగతుల కేంద్రాన్ని అధికారులతో కలిసి కమిషనర్ మంగళవారం పరిశీలించారు. కమిషనర్ మాట్లాడుతూ శిక్షణకు సుమారు 570 మంది సిబ్బంది హాజరు కానున్నారని తెలిపారు. సిబ్బందికి అవసరమైన త్రాగునీటి ఏర్పాట్లు, స్టడీ మెటీరియ ల్, ఇంటీరియర్ వసతులు, విద్యుత్ సౌకర్యం ,ఎల్ఈడి వెలుగులు ,ఇంటర్నెట్, ఫర్నిచర్, సాంకేతిక ఉపకరణాలు, పవర్ పాయింట్ ప్రెజెంటేషన్‌కోసం అవసరమైన ప్రాజెక్టర్లు, అత్యవసర జనరేటర్, శిక్షణగదుల్లో ఏసిల ఏర్పాట్లను ఇంజనీరింగ్ విభాగం ఏర్పాటు చే యా లని ఆదేశించారు. మరుగుదొడ్లు, పారిశుధ్య నిర్వహణ ఏర్పాట్లను నగర పాలక సంస్థ ఆరోగ్య విభాగం పర్యవేక్షించాలని ఆదేశించారు. శిక్షణ తరగతుల నిర్వహణ ఏర్పాట్లను త్వరితరగతిన పూర్త చేసి, హాజరయ్యే సిబ్బంది ఏలాంటి అసౌకర్యాలు కలగకుండా జాగ్రత్తలు వహించాలని కమిషనర్ సూ చించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ శర్మ ద, సిటీ ప్లానర్ దేవి కుమారీ, ఎస్.ఈ సంపత్ కుమా ర్, అర్బన్ తహల్దార్ వెంకటేశ్వర రావు, మేనేజర్ ఇనాయతుల్లా, ఇంజనీరింగ్ విభాగంఈ.ఈ.ప్రసాద్, డి.ఈలు, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్‌వెంకటరమణ, టిపిఆర్‌ఓ.ప్ర సాద్, ఏ.ఈలుఎన్నికల డిటిలు సిబ్బంది పాల్గొన్నారు.

## గిరి ప్రదక్షణతో ప్రారంభమైన కొండబిట్రగుంట బ్రహ్మోత్సవాలు



**బిట్రగుంట, మార్చి 19 ప్రభాతవార్త** బోగోలు మండలం కొండబిట్రగుంటలో ప్రసిద్ద పుణ్యక్షేత్రమైన శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు గిరిప్రదక్షణతో అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. కొండబిట్రగుంట నుండి శ్రీ స్వామి వారి చిత్రపటాన్ని కొండపై నుండి దిగువున కొండ చుట్టూ గిరిప్రదక్షణ చేయించారు. భక్తుల కోలాటాల మధ్య వివిధ రకాల కళా ప్రదర్శనలతో గోవిందనామ స్మరణతో గిరిప్రదక్షణతో బిలకూట క్షేత్రం మారుమోగింది. తొలి రోజు గిరిప్రదక్షణకు వేలాది మంది భక్తులు హాజరుకావడం అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంది. కావలి ఆర్డీవో శీనానాయక్, ధర్మకర్తల మండలి చైర్మన్ శ్రీరాంమాల్యాద్రి, బ్రహ్మోత్సవాల ప్రత్యేకాధికారి చైతన్య, కార్యనిర్వహణాధికారి అరవ రాధాకృష్ణలు ఈ ఉత్సవంలో పాల్గొన్నారు. గిరిప్రదక్షణకు గుడ్లదొన వాసుదేవరావు కుటుంబ సభ్యులు ఉభయకర్తలుగా వ్యవహరించారు. తొలుత బ్రహ్మోత్సవాల ప్రారంభానికి ముందుగా శ్రీ స్వామి వారిని సుప్రబాత సేవతో మేలుకొలిపి తోమాల సేవ నిర్వహించారు. బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని శ్రీస్వామి వారి, అమ్మవార్ల గర్భగుడులలో పూలంగి సేవ నిర్వహించారు. అనంతరం అంకురార్పణ కార్యక్రమాన్ని నిర్వహించి బ్రహ్మోత్సవాలకు శ్రీకారం చుట్టారు.

బ్రహ్మోత్సవాలలో నేడు...శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో రెండో రోజైన బుధవారం ఉదయం తిరుమంజనం, రాత్రికి ధ్వజా రోహణం, శేషవాహన గ్రామోత్సవం నిర్వహించనున్నట్లు ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ శ్రీరాంమాల్యాద్రి, ఇవో అరవ రాధాకృష్ణలు తెలిపారు.

భక్తుల మనోభావాలు దెబ్బతినకుండా మెరుగైన సౌకర్యాలు అందించండి...కొండబిట్రగుంట బ్రహ్మోత్సవాల సందర్భంగా సుదూర ప్రాంతాల నుండి విచ్చేసే భక్తుల మనోభావాలు దెబ్బతినకుండా వారికి మెరుగైన సౌకర్యాలు కల్పించాలని కావలి ఆర్డీవో శీనానాయక్ ఆదేశించారు. ఆలయంలో ఉత్సవ ఏర్పాట్లు, భక్తుల సౌకర్యాలపై ఆయన వివిధ శాఖల అధికారులపై పరిశీలించారు. ఉత్సవాలలో భాగంగా ప్రధాన ఉత్సవాలు శని, ఆదివారాలలో జరగనున్న దృష్ట్యా సెలవుదినాలు కావడంతో భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసే అవకాశం వున్నందున శానిటేషన్, తాగునీరుపై దృష్టి పెట్టాలన్నారు. స్వచ్ఛంద సంస్థల సహకారంతో వేసవి తాపాన్ని భక్తులు తట్టుకునేలా చలివేంద్రాల ఏర్పాటుకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.

బ్రహ్మోత్సవాల ప్రత్యేకాధికారిగా చైతన్య....కొండబిట్రగుంట బ్రహ్మోత్సవాల ప్రత్యేకాధికారిగా కోవూరు దేవాలయాల గ్రూప్ ఇన్స్‌పెక్టర్ చైతన్యను నియమిస్తూ దేవాదాయ శాఖ ఉత్తర్వులు జారీ చేసిందని ఆలయ ఇవో రాధాకృష్ణ తెలిపారు.



## జొన్న,మొక్కజొన్న సేకరణకు నేటి నుండి రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభం

### రైతులు సీఎం యాప్‌లో నమోదు చేసుకోవాలి : జాయింట్ కలెక్టర్



**నెల్లూరు అర్బన్,మార్చి19,ప్రభాతవార్త** జిల్లా వ్యాప్తంగా నేటి నుండి జొన్న, మొక్కజొన్న సేకరణకు రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభించినట్లు జాయింట్ కలెక్టర్ సేతుమాధవన్ తెలిపారు. మంగళవారం జాయింట్ కలెక్టర్ ఛాంబర్‌లో కొనుగోలు కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మా ట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వం నిర్ధేశించిన నాణ్యత ప్రమాణాలు మేరకు జోన్న పంట ఒక క్వింటాకు రూ.3180, మొక్కజొన్న పంట క్వింటాకు రూ.2090కనీస మద్దతు ధరగా ప్రకటించినట్లు తెలిపారు. ప్రతి రైతుభరోసా కేంద్రం పరిధిలో మార్కెట్ ధర కనీస మద్దతు ధరకన్నా తక్కువ ఉన్నచో మార్క్‌ఫీడ్ ద్వారా జొన్న, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రభుత్వ మద్దతు ధరకు కొనుగోలు చేసేందుకు చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. జొన్న, మొక్కజొన్న సాగుచేసిన రైతులందరూ నేటి నుండి ఏప్రిల్ 5వ తేదీ వరకు సీఎం యాప్‌లోగానీ, రైతు భరోసా కేంద్రాల్లో గానీ సంప్రదించి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో మార్క్‌ఫెడ్ డిఎం పవన్‌కుమార్, జిల్లా వ్యవసాయఅధికారా సత్యవాణి తదితరులు పాల్గొన్నారు.

## నగర రూపురేఖలు మారాలంటే నారాయణతోనే



**నెల్లూరు మార్చి 19, ప్రభాతవార్త-వైద్యం :** నగర రూపురేఖలు మారాలన్నా, అభివృద్ధి జరగాలన్నా అది ఒక్క పొంగూరు నారాయణతోనే సాధ్యం అవుతుందని తెలుగుదేశం పార్టీ మాజీమంత్రి పొంగూరు నారాయణ కుమార్తె పొంగూరు షరణి తెలిపారు. మంగళవారం నగరంలోని 8వ డివిజనులో బాబుష్యూరిటీ-భవిష్యత్తుగ్యారెంటీ కార్యక్రమంలో షరణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ టీడీపీ పాలనకు వైసీపీ అరాచకపాలనకు మధ్య తేడా గమనించాలన్నారు. నెక్లెస్‌రోడ్డు, స్వర్ణాలచెరువు, నగరంలోని పార్కులన్నింటిని అభివృద్ధి చేసింది నారాయణేనని ఆమె గుర్తుచేశారు. పూరింటి నుంచి వచ్చిన నారాయణకి పేదల కష్టాలు తెలుసని షరణి అన్నారు. అందుకే పేదల సొంతింటి కలను సాకారం చేస్తారన్నారు. టీడీపీ నిర్మించిన ఇళ్ళను ఇప్పటి వరకు వైసీపీ అందించకపోవడం దారుణమన్నారు. ఈ ప్రభుత్వంలో ప్రజల అష్టకష్టాలు పడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కాకర్ల తిరుమలనాయుడు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## శానాయపాలెంలో ఆరోగ్య సురక్షకు విశేష స్పందన



**శానాయపాళెం(రాపూరు),మార్చి19ప్రభాతవార్త :** మండలంలోని శానాయపాళెం గ్రామంలో సోమవారం ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. గ్రామసచివాలయం వద్ద జరిగిన ఈ శిభిరంలో పలువురు నిపుణులైన వైద్యులు పాల్గొని పలువురికి వైద్యపరిక్షలను నిర్వహించి మందులు పంపిణీ చేశారు. మెరుగైన వైద్యసేవలు అవసరమైన వారిని గుర్తించి వారిని నెల్లూరులోని ప్రభుత్వఆసుపత్రికి రెఫర్ చేశారు. ఈ సందర్భంగా పలువురికి కంటి వైద్య పరిక్షలను నిర్వహించి ఆఫరేషన్ అవసరమైనవారిని గుర్తించారు.ఈ కార్యక్రమంలో యంపీడీఓ గంగయ్య, వేపినాపి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిడాక్టర్ ప్రమీలా రాజకుమారి, కంటి వైద్యులు కె.ప్రవీణ్, జనరల్ వైద్యనిపుణులు డాక్టర్ హనీష్ రెడ్డి,ఆప్తామాలిక్అసిస్టెంట్ గురవయ్య, పలువురు సూపర్‌వైజర్‌లు,ఆరోగ్య కార్యకర్తలు,పంచాయితీ కార్యదర్శి,గ్రామ సచివాలయం సిబ్బంది, తదితరులున్నారు.

## పశువులు రోడ్లపై సంచరిస్తే తరలింపు తప్పదు



**నెల్లూరు కార్పొరేషన్,మార్చి 19,ప్రభాతవార్త:** నగర వ్యాప్తంగా ప్రధాన రోడ్లమీద వాహనాదారులకు అడ్డంకిగా మారిని పశువులపై వాటి యజమానులు బాధ్యత వహించపోతే కఠిన చర్యలు తప్పవని,వాటిని గోశాలకు తరలిస్తామని నగరపాలక సంస్థ ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ హెచ్చరించారు.పశువులను గోశాలకు తరలించే స్పెషల్ డ్రైవ్ లో భాగంగా స్థానిక పాత మున్సిపల్ కార్యాలయం,వాకర్స్ రోడ్డు,మూలాపేట తదితర ప్రాంతాల్లో సంచరిస్తున్న పశువులను కల్లూరిపల్లి గోశాలకు మంగళవారం తరలించారు.ఈ సందర్భంగా డాక్టర్ వెంకటరమణ మాట్లాడుతూ వాహన ప్రమాదాలకు కారణభూతమవుతున్న రోడ్లపై సంచరించే పశువులను ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించబోమని స్పష్టం చేశారు.పశువులను గోశాలకు తరలించి వాటి సంరక్షణ బాధ్యతలను నగరపాలక సంస్థ ప్రత్యక్షంగా పర్యవేక్షిస్తుందని తెలిపారు.పశువులను యజమానులకు గతంలోనే హెచ్చరిక నోటీసులు జారీ చేసి ఉన్నామని,మీడియా మాధ్యమాల ద్వారా ప్రకటించి ఉన్నామని తెలిపారు.నగర వ్యాప్తంగా అన్ని డివిజనుల్లో పారిశుధ్య నిర్వహణ పనులను ప్రణాళికబద్ధంగా చేపడుతున్నామని తెలిపారు.నగర పాలిక సంస్థ పరధిలోని వివిధ ప్రాంతాల్లో జురుగుతున్న పారిశుధ్య నిర్వాహణ పనులను అయన పర్యవేక్షించారు.రంజాన్ మాసం సందర్భంగా డ్రైను కాలువల్లో పూడికతీత పనులను క్రమంతప్పకుండా చేపడుతూ,మురుగు నీటి ప్రవాహానికి అంతరాయం లేకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.నగర వ్యాప్తంగా అన్ని డివిజనుల్లో ఎదిగిన దోమల నివారణకు భారీ వాహనాల సాయంతో ఫాగింగ్ చర్యలు చేపడుతున్నామని,వాహపాలు ప్రవేశించలేని పన్నటి వీధులు,పాత భవనాలు,మురుగు ప్రాంతాలలో మనిషి ఆధరిత ఫీగింగ్ మెషిన్లతో నివారణ చర్యలు చేపడుతున్నామని డాక్టర్ తెలిపారు.ప్రజలంతా బాధ్యతగా చెత్త సేకరణ వాహనాలకు మాత్రమే వ్యర్ధాలను అందించాలని,పర్యావరణ హితమైన రీ సైక్లింగ్ ప్రక్రియకు అందరూ సహకరించాలని డాక్టర్ వెంకట రమణ విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో శానిటేషన్ సుపర్‌వైజర్ సురేంద్ర,ఇన్స్పెక్టర్లు షరీఫ్,చంద్ర,సిబ్బంది పాల్గొన్నారు.

## విధులనుంచి సచివాలయ వాలంటీర్ తొలగింపు.

**నెల్లూరు కార్పొరేషన్,మార్చి 19,ప్రభాతవార్త:** ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించిన వెంగళరావ్ నగర్-2 వార్డు సచివాలయ పరిధి వాలంటీర్ జె.శ్రీనివాసులను విధుల నుంచి తొలగిస్తు రిటర్నింగ్ అధికారి,నగర పాలక సంస్థ కమిషనర్ వికాస్ మర్మత్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు.ఒక రాజకీయ పార్టీకి అనుకూలంగా లబ్ధి దారులు వివరాలను అందజేస్తు,ఇతర వాలంటీర్లను కూడా వివరాలు అందించాలని ప్రేరేపించే సందేశాలను పంపిస్తున్నందున వాలంటీర్‌ను విధుల నుంచి తప్పించారు.వాలంటీర్ వద్ద ఉన్న బయోమెట్రిక్,మొబైల్ ఫోన్ ను సంబంధిత సచివాలయ అడ్మిన్ కార్యాదర్శి స్వాధీనం చేసుకోవాలని ఆదేశించడమైనది.

## పోలీస్ బందోబస్తు నడుమ పదోతరగతి పరీక్షలు



**బుచ్చి మార్చి 19 ప్రభాతవార్త :** పదోతరగతి పరిక్షలు కట్టుదిట్టమైన బందో బస్తు నడుమ నిర్వహిస్తున్నారు. ప్రతి పరీక్షా కేంద్రం వద్ద పోలీసులు గట్టి కాపాలా కాస్తున్నారు.డివిఎల్ఎన్ఆర్ ఉన్నత పాఠశాల, బుచ్చి బాలికల హైస్కూల్, రత్నం హైస్కూల్, సెంట్ దామస్ ఇంగ్లీషుమీడియం స్కూల్ ,నారాయణ హైస్కూల్, శ్రీవివేకానంద ఇంగ్లీషుమీడియం స్కూల్, సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల రామచంద్రాపురం సెంటర్లలో పరీక్షలు వ్రాస్తుండగా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

# బ్రహ్మోత్సవాలకు ముస్తాబైన రంగనాధుని ఆలయం







**నెల్లూరు,మార్చి19 ప్రభాతవార్త-విద్య** నేటినుండి ప్రారంభం కానున్న రంగనాధుని ఉత్సవాలకు ఆలయం ముస్తాబైంది. ఆలయ ప్రాకారం, గర్భగుడి, గాలిగోపురం, మాడ వీధుల్లో సప్తవర్ణశోభితంగా విద్యుత్‌దీపాలంకరణలను గావించారు. వేసవిని దృష్టిలో ఉంచుకని భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలుగకుండా మంచినీటి వసతి, చలువ పందిళ్లను ఏర్పాటుచేశారు.రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆలయ చైర్మన్ మంచికంటి శ్రీనివాసులు, ఈఓ ల ఆధ్వర్యంలో అదనపు క్యూలైన్లు, ప్రత్యేక ప్రసదాల పంపిణీ కేంద్రాలను ఏరా ్పటుచేశారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ మంచి కంటి శ్రీనివాసులు ప్రభాతవార్తతో మాట్లాడారు. ఉత్సవాలో భాగంగా తోలిరోజు బుధవారం అంకురార్పణ కార్యక్రమం జరుగుతుందన్నారు. 21న ధ ్వజారోహణం, శేషవాహనసేవలు ఉంటాయని, 22న ఉదయం సూర్యప్రభ, హంసవాహనంపై రంగనాధుడు విహరించనున్నారని పేర్కొన్నారు. 23న ఉదయం సింహవాహనం, రాత్రి చంద్రప్రభ, 24న పల్లకి సేవ, రాత్రి హనుమంత సేవలు ఉంటాయని, 25న మెహీనీ అవతారం, బంగారు గరుడసేవ,26న స్వామి వారి కళ్యాణోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించనున్నామని పేరో ్కన్నారు. 27న పోన్నవాహనోత్సవం,రథోత్సవం, 28న తిరుప్పాయ్‌న్ధాడల్, ఆశ్వవాహనసేవ, 29న ముసుగులసేవ, పుణ్యకోటి విమానము, 30న పుష్పయాగం, 31న ఆదివారం తెప్పోత్సవం నిర్వహిస్తామని ఆయన తెలిపారు. భక్తులందరూ ఈ రంగనాధుని బ్రహ్మోత్సవాల్లో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించి తరించాలని ఆయన కోరారు.

# పది పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్









# జగనన్న సమక్షంలో రూరల్ వైసిపి అభ్యర్థి ఆదాల నాయకత్వంలో మల్లిరెడ్డి కోటారెడ్డి వైసీపీలో చేరిక



**నెల్లూరు రూరల్,మార్చి 19 ప్రభాతవార్త,**నెల్లూరు రూరల్ వైయస్సార్సీపి ఎమ్మెల్యే అభ్యర్థి రాజకీయం అంటే ఏ విధంగా ఉంటుందో ఇప్పుడిప్పుడే మొదలైంది.అసలు ఆటను వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి ఇప్పుడు మొదలుపెట్టాడు.ఇక ప్రత్యర్థుల గెండెల్లో గుబులు గుబులు.పోటీలో అజాతశత్రువు అయిన రూరల్ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాలను ఢీ కొనాలంటే అటువైపు కూడా మరో ఆదాల ప్రభాకర్ రెడ్డి అయి ఉండాలి. నెల్లూరు రూరల్ నియోజకవర్గం తెలియజేసిన టిడిపి చేరికల పేరుతో డూప్ షాట్లు చేస్తున్న విషయం బట్టబయలైంది.ఉపయోగం లేని చేరికలు వెయ్యి మంది చేరిన ఒక్కరితో సమానం ప్రజాదారణ కలిగిన ఒక్క నాయకుడు చేరితే వెయ్యి మందితో సమానం అనేది నేడు వైసీపీ రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి చేసి చూపించారు ఇప్పటివరకు తెర వెనుక రాజకీయం చేసి అన్ని విధాల సహాయ సహకారాలు అందించిన ప్రముఖ సీనియర్ న్యాయవాది మలిరెడ్డి శ్రీనివాసులు రెడ్డి ఆధ్వర్యంలో సీఎం జగనన్న సమక్షంలో వైయస్సార్సీపితో చేరారు. తాడేపల్లెలోని సీఎం క్యాంపు కార్యాలయంలో ప్రముఖ న్యాయవాది మలిరెడ్డి కోటారెడ్డికి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.మంచి పేరున్న న్యాయవాదిగా ప్రసిద్ధిగాంచిన మలిరెడ్డి కోటారెడ్డి వైసీపీలో చేరిన సందర్భంగా ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మలిరెడ్డి సోదరులను అభినందించారు.నెల్లూరు రూరల్ నియోజకవర్గానికి చెందిన ప్రముఖ సీనియర్ న్యాయవాది మల్లిరెడ్డి కోటారెడ్డిలు వైయస్సార్సీపిలో చేరడంతో వారిని రూరల్ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి మనస్ఫూర్తిగా అభినందించారు.

# పడుగుపాడు సొసైటీకి సోలార్ వెలుగులు



**కోవూరు మార్చి 19 ప్రభాతవార్త** కోవూరులోని శాంతినగర్‌లో వున్న పడుగుపాడు సహకార సొసైటీకి అప్కాబ్ ద్వారా సొలార్ సిస్టమ్‌కు గాను 2 లక్షల రూపాయాలు నిదులు అందచేయనున్నట్లు ఆప్కాబ్ డిపిడిఎం ప్రదీప్‌రెడ్డి తెలిపారు.స్థానిక సొసైటీ కార్యాలయాన్ని మంగళవారం సాయింత్రం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ప్రస్తుతం సొసైటీలో జరుగుతున్న కంప్యూటరీ కరణ పనులు మరింత వేగవంతం చేయాలని సూచించారు.ఈ సందర్భంగా వంద మెట్రిక్ టన్నుల గోదాము నిర్మాణ పనులు ఈ సందర్భంగా ఆయన పరిశీలించారు.సొసైటీ సిఇఒ గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతు సొసైటీ నిధులు మరో లక్ష రూపాయాలు జోడించి మొత్తం మూడు లక్షలతో సొసైటీకి సోలార్ వెలుగులు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటున్నామని ఇందుకు సొసైటీ చైర్మన్ ఆర్ మల్లికార్జునరెడ్డి అంగీకరించారని అన్నారు.

## ఎన్ఎస్ఎస్ విద్యార్థుల ఆధ్వర్యంలో శానిటేషన్



**బిట్రగుంట, మార్చి 19 ప్రభాతవార్త :** బోగోలు మండలం కడనూతల ఆర్ఎస్ఆర్ ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థుల ప్రత్యేక క్యాంప్‌లో భాగంగా రెండో రోజైన మంగళవారం గౌరవరం గ్రామంలో శానిటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.వి.ఎన్.రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త కిరణ్‌కుమార్, గ్రామ సర్పంచ్ రాధిక, వాలంటీర్లు పాల్గొన్నారు.

## ఆరోగ్య సురక్షలో 340 మందికి వైద్య పరీక్షలు



**వరికుంటపాడు, మార్చి 19, ప్రభాతవార్త :** ఆరోగ్య సురక్ష రెండవ విడతలో భాగంగా మంగళవారం మండలంలోని విరువూరు సచివాలయం పరిధిలో 340 మందికి వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించి, మందులను అందజేశారు. ఈ కార్యక్రమాన్ని ఎంపిడిఓ తోట వెంకటకృష్ణకుమారి ప్రారంభించింది. ఈ సందర్భంగా ఆమె మట్లాడుతూ సురక్ష వైద్య శిభిరాన్ని ప్రజలందరూ సద్వినీయోగం చేసుకోవాలన్నారు. అనంతరం స్టాల్స్‌ను పరిశీలించారు. స్థానిక ప్రాథమిక, ఉన్నత పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి, మందులను అందజేశారు. విద్యార్థుల రక్త నమూనాలను తీసుకొని రక్త హీనత పరీక్షలు నిర్వహించి, విటమిన్ మాత్రలను అందజేశారు. ఈ కార్యక్ర మములో వైద్యాధికారులు అయోషా, అన్వేష్ నవీన్, కోటేశ్వరరావు, పిహెచ్ఎన్ సుశీలమ్మ, పంచాయతీ కార్యదర్శి విష్ణు, వెల్ఫేర్ అసిస్టెంట్ మల్లికార్జున, హెల్త్ అసిస్టెంట్ యనమల శ్రీనివాసులు, ఎల్‌టి లింగరాజు ,ఎన్‌యం సరస్వతి ఇతర వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నిర్మాణ పనులు మరింత వేగవంతం కావాలి



**కోవూరు, మార్చి 19 ప్రభాతవార్త :** జిల్లాలోని ప్రధాన కార్యాలయంలో ఇంటిగ్రేటెడ్ ఫైనాన్స్ కాంప్లెక్స్ నిర్మాణ పనులు 90 శాతం పూర్తి కావడం జరిగిందని జిల్లా ఖజానా డిప్యూటీ డైరెక్టర్ గంగాద్రి అన్నారు. కోవూరులోని తాలూకా కార్యాలయ ప్రాంగణంలో 1.8 కోట్ల వ్యయంతో నిర్మాణం చేపడుతున్న కోవూరు నూతన ఉప ఖజానా కార్యాలయ నిర్మాణ పనులను మంగళవారం ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేపట్టే పనులు నిర్దేశించిన నాణ్యతా ప్రమాణాలతో చేపట్టేలా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఆయన అధికారులకు సూచించారు. నెల్లూరులో ఇంటిగ్రేటెడ్ ఫైనాన్స్ కాంప్లెక్స్ పనులకు 14 కోట్ల నిధులు మంజూరు కావడం జరుగుతుందన్నారు. చేపట్టే పనుల్లో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరి అని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీడబ్ల్యూఐడీసీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు శ్యామ్‌సన్, ఎస్టీవో కిరణ్‌కుమార్, ఏటీవో లోకేష్, ఏఈ వెంకటేశ్వర్లు, తదితరులు ఉన్నారు.

## పాడి రైతులకు మరింత మెరుగైన సేవలు అందించాలి



**కోవూరు, మార్చి 19 ప్రభాతవార్త :** గ్రామీణ ప్రాంతాల్లో పాడి రైతులకు మరిన్ని మెరుగైన సేవలు అందించేలా పశు వైద్యులు, పశు సంవర్ధక శాఖ పశు సహాయకులు ప్రత్యేక దృష్టి పెట్టాలని అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ కృష్ణమౌర్య అన్నారు. కోవూరు అసిస్టెంట్ డైరెక్టర్ పరిధిలోని ఊటుకూరు, వావిళ్ల, తదితర ప్రాంతాల్లో గ్రామీణ పశు వైద్యశాలను, రైతు భరోసా కేంద్రాలను మంగళవారం ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఈ సీజన్‌లో వచ్చే వ్యాధులపై రైతులకు అవగాహన కల్పించేలా తగు చొరవ తీసుకోవాలన్నారు. అదేవిధంగా లంపిస్కిన్, బ్రూసెల్లోసిస్ వ్యాధులకు సంబంధించి టీకాలు వేసిన రికార్డులు కూడా ఈ సందర్భంగా ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఊటుకూరు వెటర్నరీ లైవ్ స్టాక్ ఆఫీసర్ కృష్ణంరాజు, పశు సంవర్ధక శాఖ సహాయకులు శ్రీనివాసులు, తదితరులు ఉన్నారు.

## టీడీపీకి తీరని లోటు గుంటుపల్లి మరణం

**నెల్లూరు మార్చి 19, ప్రభాతవార్త-వైద్యం :** అనారోగ్య కారణాలతో బాధపడుతూ నరసారావుపేటలోని మహాత్మాగాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించిన టీడీపీ జాతీయ క్రమశిక్షణా సంఘం సభ్యుడు గుంటుపల్లి నాగేశ్వరరావు మరణం, టీడీపీకి తీరని లోటని తెలుగుదేశం పార్టీ నెల్లూరు జిల్లా అధ్యక్షుడు షేక్ అబ్దుల్‌అజీజ్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నాడు. తనకు అత్యంత సన్నిహితుడని, పార్టీకి విధేయుడని, పార్టీ అభివృద్ధి కోసం రాజీలేని సేవలందించిన వ్యక్తన్నాడు. మంచి మనస్సున్న వ్యక్తి మరణించడం బాధాకరమన్నారు. ఆయన విధులు నిర్వహించే తీరు అందరకి ఆదర్శనమని ఆయన, గుంటుపల్లి ఆత్మకు శాంతి చేకూరాలని అజీజ్ ఆ ప్రకటనలో కోరాడు.

## చేపట్టే పనుల్లో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరి



**కోవూరు, మార్చి 19 ప్రభాతవార్త :** కోవూరులోని ఆర్అండ్‌బీ కార్యాలయ ప్రాంతంలో ఉన్న ఆర్అండ్‌బీ అతిథి గృహం నిర్మాణ పనులను మంగళవారం ఆర్అండ్‌బీ డీఈ వేణుగోపాల్ ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం జరుగుతున్న ఈ భవన నిర్మాణ పనులు నిర్దేశించిన నాణ్యతా ప్రమాణాలతో పారదర్శకంగా చేపట్టేలా సంబంధిత పనులు పొందిన కాంట్రాక్టర్ తగు చొరవ తీసుకోవాలన్నారు. మొత్తం 60 లక్షల వ్యయంతో ఈ నిర్మాణ పనులు సాగుతున్నాయని ఈసందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్అండ్‌బీ ఏఈ చిరంజీవి, తదితరులు ఉన్నారు.

## గుంటుపల్లి మృతి బాధాకరం

**నెల్లూరు మార్చి 19, ప్రభాతవార్త-వైద్యం :** టీడీపీ సీనియర్ నేత, జాతీయ క్రమశిక్షన సంఘం ఉపాధ్యక్షుడు గుంటుపల్లి నాగేశ్వరరావు ఆకస్మిక మరణం పార్టీకి తీరని లోటని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నాడు. టీడీపీయే ఆయన శ్వాసగా జీవించిన గుంటుపల్లి, పార్టీ అప్పగించిన బాధ్యతలను నిబద్ధతతో పూర్తి చేసేవారన్నాడు. వ్యక్తిగతంగా నాకు సన్నిహితుడని, ఆయన ఇకలేరు అన్న వార్తని తాను జీర్ణించుకోలేకపోతున్నానన్నాడు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబసభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియచేస్తున్నట్లు బీద ఆ ప్రకటనలో తెలియచేశాడు.

## భద్రతా వైఫల్యాలపై విచారణ జరపాలి



**నెల్లూరు మార్చి 19, ప్రభాతవార్త-వైద్యం :** చిలకలూరిపేటలో బొప్పూడి వద్ద టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ఆధ్వర్యంలో జరిగిన ప్రజాగళం సభలో భద్రతా వైఫల్యాలపై కేంద్ర ఎన్నికల సంఘం విచారణ చేపట్టాలని తెలుగుదేశం పార్టీ కోవూరు నియోజవర్గ అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం నగరంలోని మాగుంటలేఅవుట్‌లో ఉన్న వేమిరెడ్డి నివాసంలోని విలేఖరులతో ప్రశాంతిరెడ్డి మాట్లాడారు. ప్రజాగళం సభకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ హాజరు అవుతారని తెలిసి కూడా, ఆయా జిల్లాల అధికారులు నిర్లక్ష్యం వహించడం బాధ్యతారాహితమేనన్నారు. భారీ సంఖ్యలో జనం తోసుకొస్తుంటే నియంత్రించాల్సిన పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం ఏమిటన్నారు. అధికారుల నిర్లక్ష్యంతో భారీగా ట్రాపిక్‌జామ్ అయిందని, దీంతో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు సమయానికి సభా ప్రాంగణానికి చేరుకోలేకపోయారని ప్రశాంతిరెడ్డి అన్నారు. జనాలు మైక్ సిస్టమ్‌పై పడటంతో పలుమార్లు ఆడియోకి అంతరాయం ఏర్పడిందన్నారు. జనాలను నియంత్రించాల్సిన పోలీసుల వైఖరి రాష్ట్రంలో ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చని ఆమె తెలిపారు. ప్రధానమంత్రికి భద్రతని ఇవ్వడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారన్నారు.

## ఎవరిని ఎన్ని ఎత్తులేసినా గెలిచేది మేమే-కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి



**నెల్లూరు రూరల్, ప్రభాతవార్త, మార్చి 19 :** గత 13 సంవత్సరాలనుంచి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతున్నా. రేపటి నుంచి కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డితో పనిచేయాలని అందరం కలిసికట్టుగా నిర్ణయం తీసుకున్నాంకోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరుతున్నా. నెల్లూరు రూరల్ లో ముచ్చటగా మూడోసారి కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ని ఎమ్మెల్యేగా గెలిపించుకుంటాం అలాగే నెల్లూరు పార్లమెంట్ సభ్యులుగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారిని భారీ మెజార్టీతో గెలిపించేందుకు కృషి చేస్తాం అన్నారు. ఈ కార్యక్రమంలో గిరిధర్ రెడ్డి తో పాటు కోడూరు కమలాకర్ రెడ్డి స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సబ్ స్టేషన్‌ని తనిఖీ చేసిన సుబ్బరాజు



**నెల్లూరు మార్చి 19, ప్రభాతవార్త-వైద్యం :** ఏపీ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ టెక్నికల్ డైరెక్టర్ ఎన్‌విఎస్ సుబ్బరాజు, నగరంలోని ఆటోనగర్‌లో ఉన్న నెల్లూరు టౌన్ డివిజన్ సబ్ స్టేషన్ పరిధిలోని ట్రాన్స్‌ఫార్మర్‌ని మంగళవారం తనిఖీ చేశాడు. అనంతరం నగరంలోని టౌన్ డివిజను అధికారులతో టౌన్ డివిజన్ కార్యాలయంలో రివ్యూ మీటింగ్ జరిగింది. ఈ సందర్భంగా సుబ్బరాజు మాట్లాడుతూ ఎన్నికల నియమావళి అమలులో ఉన్నందువల్ల ప్రతి ఉద్యోగి కోడ్ ఆఫ్ కండక్ట్ ప్రకారం నడుచుకోవాలని తెలిపాడు. పోలింగ్ బూత్ కేంద్రాలు 2942 ఉన్నాయని, వాటికి విద్యుత్ నిరంతరం అందించాలన్నాడు. ట్రాన్స్‌ఫార్మర్స్‌ని మెయింటినెన్స్‌ని ఖచ్చితంగా చేయాలన్నాడు. సర్వీసులు పెరుగుతున్న దృష్ట్యా అదనపు ట్రాన్స్‌ఫార్మర్లు పెట్టాలని ఆదేశించాడు. అధికారులు చాలామంది వర్క్ ఆర్డర్లను క్లోజ్ చేయకుండా ఉన్నారని, నెలాఖరులోపు పూర్తి చేసి రెవెన్యూ కార్యాలయానికి పంపాలన్నారు. ప్రమాదాలు జరగకుండా వినియోగదారులకు అవగాహన కల్పించాలన్నాడు. బకాయిలను త్వరగా రాబట్టాలన్నాడు. ఈ రివ్యూ సమావేశంలో సూపరింటెండెంట్ ఇంజనీరు వి విజయన్, ఎగ్జిక్యూటివ్ టౌన్ ఇంజనీరు ఏ సోమశేఖర్‌రెడ్డి, శ్రీధర్, మధుసూధన్‌రెడ్డి, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## బడితల కోటిలింగం మృతికి నివాళులర్పించిన కేశవరపు జాలిరెడ్డి



**ఉలవపాడు, మార్చి 19, ప్రభాతవార్త :** ఉలవపాడు మండలం కరేడు గ్రామంలో బడితల కోటిలింగం గుండె పోటుకు గురై మృతి చెందారు. విషయం తెలుసుకొని వైఎస్సార్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కేశవరపు జాలిరెడ్డి సదరు కోటిలింగం భౌతికకాయానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబానికి అండగా ఉంటామని తెలియజేయడం జరిగింది.

## గ్యాస్ సిలిండర్ల లారీ బోల్తా డ్రైవర్‌కు స్వల్పగాయాలు



**జలదంకి, మార్చ్19, ప్రభాతవార్త:** జలదంకి మండలం చినక్రాక సమీపంలో మంగళవారం కెయు రోడ్‌పై గ్యాస్ సిలిండర్ల లారీ బోల్తా పడింది. ఈసంఘటనలో డ్రైవర్‌కు స్వల్ప గాయాలైనాయి. స్తానికుల సమాచారం మేరకు జలదంకి నుంచి ఖాళీ సిలిండర్‌లతో కడపవైపువెళుతున్న లారి అదుపుతప్పి బోల్తాపడింది. గమనించిన చుట్టుప్రక్కల పొలాలలో పనులుచేస్తున్న రైతులు గమనించి హుటాహుటిన పరుగులుతీసి డ్రైవర్‌ను వెలికితీసి పరామర్శించి ప్రాదమిక చికిత్సకై జలదంకికి తరలించారు.

## మహాజన సైన్యం పట్టణ కార్యాలయాన్ని ప్రారంభించిన కావ్య



**కావలి, మార్చి 19 ప్రభాతవార్త :** కావలి పట్టణ 12వ వార్డులో మహాజన సైన్యం జాతీయ అధ్యక్షులు చేవూరు సురేంద్ర ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహాజన సైన్యం పట్టణ కార్యాలయాన్ని మంగళవారం టిడిపి, జనసేన, బిజెపి కావలి ఉమ్మడి అసెంబ్లీ అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డి ప్రారంభించారు. స్థానిక వార్డు మహిళలు కావ్యకు హారతులు పట్టి స్వాగతం పలికారు. బాణాసంచా శబ్దాల మధ్య పూలవర్షం కురిపిస్తూ ఆయనకు ఆహ్వానం పలికారు. ట్రంకురోడ్డులోని పెట్రోల్ బంకు వద్ద నుండి ర్యాలీగా మహాజన సైన్యం కార్యాలయానికి తరలివెళ్లారు. కార్యాలయాన్ని ప్రారంభించిన కావ్య పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహాజన సైన్యంతో పాటు టిడిపి నేతలు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

## ధనమ్మ కుటుంబ సభ్యుల్ని పరామర్శించిన కావ్య



**కావలి, మార్చి 19 ప్రభాతవార్త :** రేషన్ డీలర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు సుదర్శన రమేష్ సోదరి ధనమ్మ మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న కావలి అసెంబ్లీ టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డి మంగళవారం 10వ వార్డులోని వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యుల్ని పరామర్శించారు. ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆయన వెంట టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాజీ వైస్‌ఎంపీపీ మార్తాలను పరామర్శించిన బుర్రా మధుసూదనయాదవ్



**కందుకూరు, మార్చి19, ప్రభాతవార్త :** గుడ్లూరు మండలం బసిరెడ్డిపాలెం మాజీ వైఎస్ ఎంపీపీ ముర్తాల రమణారెడ్డిని కందుకూరు నియోజకవర్గ వైసీపీ అభ్యర్థి బుర్రా మధుసూదన్‌యాదవ్ పరామర్శించి వారి యోగక్షేమాలు వివరించారు. ప్రమాద సమాచారం తెలుసుకున్న వెంటనే స్పందించి హుటాహుటిన మార్తాల రమణారెడ్డి ఇంటికి వచ్చి ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. సోమవారం సాయంత్రం తెట్టు రోడ్డు వద్ద జరిగిన ప్రమాదంలో గాయపడి ఇంటి దగ్గర విశ్రాంతి తీసుకుంటున్న రమణారెడ్డికి మనోధైర్యం చెప్పి నీకుఅన్ని విధాలా అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా మార్తాల రమణారెడ్డి కుటుంబసభ్యులను కూడా కలుసుకున్నారు. గుడ్లూరు మండలం వైసీపీ నేతలు, కార్యకర్తలు, అబిమానులు హాజరైయ్యారు.

## వెంగలరావునగర్ హైస్కూల్‌ను పరిశీలించిన ఎంపిడివో



**ఉదయగిరి, మార్చి19, ప్రభాతవార్త :** ఉదయగిరి మండలం వెంగలరావునగర్ ఉన్నతపాఠశాలను ఎంపిడివో డి.ఈశ్వరమ్మ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్‌కె నూర్‌జహాన్‌తో కలిసి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన ఆమె విద్యార్థులకు అందుతున్న సదుపాయాల గురించి ఆరా తీసారు. అనంతరం విద్యార్థులతో కాసేపు ముచ్చటించిన ఆమె విద్యార్థులు తమ చదువుపట్ల ప్రధానో పాధ్యాయురాలు ఇతర ఉపాధ్యాయులు చూపిస్తున్న శ్రద్ధను ఆమెకు వివరించారు. అనంతరం స్కూల్లో రాజకీయ నాయకులకు సంబంధించిన చిత్రపాటాలు ఉంటే తొలగించాలని ఆమెకు సూచించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ సిబ్బంది, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## తహశీల్దార్ కార్యాలయంలో ఓటుహక్కును తెలియజేసే పోస్టర్లు




**ఉదయగిరి, మార్చి19, ప్రభాతవార్త :** ఉదయగిరి మండలంలోని తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ నెహ్రూబాబు ఆదేశాల మేరకు ఎన్నికలకు సంబంధించిన వాల్‌పోస్టర్లు ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రజలకు అవగాహన కల్పించే విధంగా ప్రజలు ఓటుహక్కును నిర్భయంగా వినియోగంచుకోవడానికి వీలుగా తహశీల్దార్ కార్యాలయం చేపడుతున్న చర్యలను బట్టి పోస్టర్లు ఏర్పాటు చేయడం జరిగిందని సిబ్బంది తెలిపారు. ఓటుహక్కు ప్రాధాన్యతను తెలియజేస్తూ ఎలక్షన్ కమీషన్ అందించిన ఆదేశాల మేరకు ప్రభుత్వ కార్యాలయాల్లో ఓటుహక్కు వినియోగం గురించి విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నట్లు విఆర్‌వో వెంకట్ తెలిపారు.

## ల్యాబ్ టెక్నిషన్ల సమస్యలను తీర్చండి



**ఉదయగిరి, మార్చి19, ప్రభాతవార్త :** ఉదయగిరి మండలంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో ల్యాబ్ టెక్నీషన్‌గా పనిచేస్తున్న సిబ్బంది నెల్లూరు జిల్లా ల్యాబ్ టెక్నీషన్ ఆధ్వర్యంలో ఏపివివిపి విభాగంలో డిసిహెచ్, డిఎమ్ఈ సూపరిడెంట్‌లను కలిసి వినతిపత్రం అందజేయడం జరిగిందని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ల్యాబ్ టెక్నీషన్లు పడుతున్న సమస్యలను వారి దృష్టికి తీసుకుని వెళ్లడం జరిగిందని తెలిపారు. అందుకు ఆయన సానుకూలంగా స్పందించి సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకుని వెళ్తామని తెలిపినట్లు హామీ ఇచ్చారు. త్వరగా సమస్యలను తీర్చే విధంగా అధికారులను కలిసి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని ఏపీవివిపి సంఘం నుండి ఎన్ఎమ్‌డి షఫీ, ఎస్‌కె కరిముల్లా, రవితేజ, రాజేశ్వరి తెలిపారు. డిఎమ్ఈ సంస్థ నుండి మోషస్, సాయిప్రియ, హేమంత్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నట్లు వారు తెలిపారు.

## గుంటుపల్లితో పాతికేళ్ళు అనుబంధం

**నెల్లూరు మార్చి 19, ప్రభాతవార్త-వైద్యం :** తెలుగుదేశం పార్టీ జాతీయ క్రమశిక్షణా ఉపాధ్యక్షుడు గుంటుపల్లి నాగేశ్వరరావుతో, నాకు పాతికేళ్ళు అనుబంధం ఉందని, ఆయన మృతి టీడీపీకి తీరని లోటని మంగళవారం తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, మాజీమంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. నాగేశ్వరరావు టీడీపీకి అందించిన సేవలు ఎనలేవని కొనియాడారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబసభ్యులకు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ఆ భగవంతుడిని కోరుకుంటున్నానని సోమిరెడ్డి ఆ ప్రకటనలో తెలిపాడు.

## 650కి 44మంది గైర్హాజరు

**ఉలవపాడు, మార్చి 19, ప్రభాతవార్త :** పదో తరగతి రెండో రోజు పరీక్షలు ఉలవపాడు మండలంలో ప్రశాంతంగా జరిగాయి. రామాయపట్నం జడ్పీహెచ్ఎస్, జడ్పీహెచ్ఎస్ చాకిచెర్లలో, మండల కేంద్రమైన ఉలవపాడులోని గవర్నమెంట్ జూనియర్ కాలేజీలో, ఉలవపాడు హైస్కూల్లో, శ్రీ సాయి హైస్కూల్లో పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. మొత్తం 650 మందికి గాను రెండో రోజు 44 మంది విద్యార్థులు పరీక్షకు గైర్హాజరు అయినట్లు ఎంఈఓలు ప్రసాద్‌రావు, రమణయ్య తెలిపారు. రామాయపట్నం హైస్కూల్లో 81కి 78 మంది హాజరు కాగా ముగ్గురు గైర్హాజరయ్యారు. చాకిచర్ల హైస్కూల్లో 91కి 86 మంది విద్యార్థులు హాజరు కాగా ఐదు మంది గైర్హాజరయ్యారు, ఉలవపాడు జూనియర్ కాలేజీలో 170 కి 142 మంది విద్యార్థులు హాజరు కాగా 28 మంది గైర్హాజరు, ఉలవపాడు హైస్కూల్‌లో 154 మందికి 150 మంది హాజరు కాగా నలుగురు గైర్హాజరు, సాయి స్కూల్లో 154 కి 150 మంది హాజరు కాగా నలుగురు గైర్హాజరయ్యారు.

## టీడీపీ జాతీయ అధికార ప్రతినిధిగా పోలంరెడ్డి దినేష్‌రెడ్డి

**నెల్లూరు మార్చి 19, ప్రభాతవార్త-వైద్యం** కోవూరు నియోజకవర్గం టీడీపీ అభ్యర్థిగా వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డికి సీటుని అధిష్టానం కేటాయించడం జరిగిన విషయం విధితమే, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశానుసారం, రాష్ట్ర అధ్యక్షుడు కింజెరపు అచ్చెన్నాయుడు, కోవూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా ఉన్న పోలంరెడ్డి దినేష్‌రెడ్డిని టీడీపీ జాతీయ అధికార ప్రతినిధిగా నియమించడం జరిగిందని, మంగళవారం టీడీపీ రాష్ట్ర కేంద్ర కార్యాలయం నుంచి వెలువడిన ఒక ప్రకటనలో తెలిపాడు.

## వేమిరెడ్డి దంపతులను కలిసిన గుమ్మళ్ళ దిబ్బ నేతలు



**నెల్లూరు మార్చి 19, ప్రభాతవార్త-వైద్యం** రాజ్యసభ సభ్యుడు, టీడీపీ నెల్లూరు ఎంపీ అభ్యర్థి, వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఆయన సతీమణి, కోవూరు నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిలని మంగళవారం నగరంలోని మాగుంటలేఅవుట్‌లో ఉన్న వేమిరెడ్డి నివాసంలో కోవూరు మండలం, గుమ్మళ్ళదిబ్బ గ్రామానికి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు మర్యాదపూర్వకంగా కలిశారు. మాజీ ఎంపీపీ వై రమణమ్మ, వై హరిబాబు, వినయ్‌కుమార్, ఆధ్వర్యంలో వేమిరెడ్డి దంపతులను శాలువాలు కప్పి, పూల మాలలు వేసి ఘనంగా సన్మానించారు. మీ గెలుపు కోసం మా శాయశక్తులా పనిచేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## పేద ప్రజల గుండెలలో వైసిపి సంక్షేమపథకాలు



**బుచ్చి మార్చి 19 ప్రభాతవార్త** భారతదేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా మన సిఎం జగన్‌మోహన్‌రెడ్డి అభివృద్ధి, సంక్షేమపథకాలు అమలు చేశారని కౌన్సిలర్ యరటపల్లి శివకుమార్‌రెడ్డి, పఠాన్‌మహబూబాషా పేర్కొన్నారు. శాంతినగర్‌లో వైసిపి సంక్షేమపథకాలపైన వారు ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కర్ని కలిసి పెన్షన్లు వస్తున్నాయా లేదా, అమ్మఒడి వస్తుందా లేదా, ఇబిసి నేస్తం వస్తుందా లేదా, రైతుభరోసా వస్తొందా లేదా అని ప్రతి ఒక్కర్ని అడిగి తెలుసుకున్నారు. మరోసారి జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయితేనే ఈ సంక్షేమపథకాలు అన్ని అమలు అవుతాయని వారు ప్రజలకు వివరించారు. వైసిపి ప్రభుత్వం పైన ప్రజలలో విశ్వాసం ఉందని అలాగే కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్న కుమార్‌రెడ్డి ఇచ్చినన్ని ఇండ్ల స్థలాలు ఎవ్వరైనా ఇచ్చారా అని వారు పూర్తి స్థాయిలో ప్రజల్ని అడిగి తెలుసుకున్నారు. ప్రజలలో వైసిపి ప్రభుత్వం పైన పూర్తి స్థాయిలో విశ్వాసం ఉందని అన్నారు. ఈకార్యక్రమంలో కో ఆప్షన్ షేక్. దస్తగిరి, సాయిబాబా, హరిప్రసాద్, మల్లికార్జున, అఖిల్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## నాగబాబు,నాదెండ్ల మనోహర్‌లను కలిసిన అళహరి



**కావలి రూరల్, మార్చి 19 ప్రభాతవార్త** మంగళగిరిలోని జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన పార్టీ ముఖ్యనాయకులు నాగబాబుని కావలి నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌చార్జ్ అళహరి సుధాకర్ మర్యాదపూర్వకంగా కలిసి పూలబొకె అందజేశారు. అలాగే తెనాలి జనసేన పార్టీ కార్యాలయంలో పిఎసి చైర్మన్ నాదెండ్ల మనోహర్‌ని కూడా కలిసి పూలబొకె అందజేశారు. కావలి నియోజకవర్గంలో జరుగుతున్న పరిణామాలు గురించి వారికి క్షుణ్ణంగా వివరించారు. ఈ సందర్భంగా అళహరి సుధాకర్ మాట్లాడారు. జనసేన పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు పవన్‌కళ్యాణ్ నన్ను కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా నియమించి సుమారు ఐదు సంవత్సరాల నుండి పార్టీ నిర్దేశించిన ప్రతి కార్యక్రమాన్ని నా సొంత డబ్బులతో నిర్వహించానన్నారు. రైల్వే రోడ్డులో, ప్రస్తుతం తుమ్మలపెంట రోడ్డులో అతి పెద్ద కార్యాలయం ప్రారంభించడం జరిగిందన్నారు. కావలిలో పార్టీ మనుగడ కాపాడుతూ ఏ పార్టీతో కూడా లోపాయికారి ఒప్పందం లేకుండా పనిచేశానని తెలిపారు. పోలీసులతో కేసులు పెట్టించుకుని ఎంతో ఓర్పుతో పనిచేసుకుంటూ పోతున్నానని తెలిపారు. జనసేన, టిడిపి, బిజెపి ఉమ్మడి అభ్యర్థిగా పోటీ చేస్తున్న కావ్య కృష్ణారెడ్డికి మద్దతుగా పవన్‌కళ్యాణ్ ఆదేశానుసారం ఒక ఇన్‌చార్జ్‌గా టిడిపి, జనసేన ఆత్మీయ సమావేశం నిర్వహించానన్నారు. ఆ తర్వాత ర్యాలీలో కూడా పాల్గొని మద్దతు తెలియజేయడం జరిగిందన్నారు. అయితే అనవసర వదంతులు టిడిపి సృష్టిస్తూ మాలోనే గ్రూపులు ప్రోత్సహించే విధంగా వుందని తెలిపారు. ఈ అంశాలను నాగబాబు, నాదెండ్ల మనోహర్‌ల దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. పవన్‌కళ్యాణ్ దృష్టికి కూడా ఈ విషయాన్ని తీసుకెళ్తానని ఆయన తెలిపారు.

## గీతాంజలిలో కేంద్ర డెవలప్‌మెంట్ రీసెర్చ్ సర్వీసెస్ బృందం



**కోవూరు, మార్చి 19 ప్రభాతవార్త** : కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం ఢిల్లీ నుంచి వచ్చిన కేంద్ర డెవలప్‌మెంట్ రీసెర్చ్ బృందం సభ్యులు పర్యటించడం జరిగిందని కళాశాల డైరెక్టర్ డాక్టర్ జి. సుబ్బారావు తెలిపారు. ఈ బృందం సభ్యులు శివప్రసాద్, బాలచందర్‌లు 2022-23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ ఓబీసీ విద్యార్థులకు మంజూరు చేసిన ఉపకార వేతన రికార్డులను నిశితంగా పరిశీలించారు. ఈ స్కాలర్‌షిప్‌లు సకాలంలో విద్యార్థులకు అందుతున్నట్లు ఈ సందర్భంగా పరిశీలన బృందంలో వెల్లడైందని ప్రిన్సిపాల్ డాక్టర్ కె. సందీప్‌కుమార్ తెలిపారు. 2022-23 విద్యాసంవత్సరంలో తమ కళాశాలలో మొతంత 212 మంది బీటెక్ విద్యార్థులకు, 54 మంది పాలిటెక్నిక్ విద్యార్థులకు ఈ ఉపకార వేతనాలు రావడం జరిగిందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

## వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శిగా దామిశెట్టి సుధీర్‌నాయుడు



**కావలి, మార్చి 19 ప్రభాతవార్త** వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శిగా కావలికి చెందిన దామిశెట్టి సుధీర్‌నాయుడుని నియమిస్తూ ఆ పార్టీ కేంద్ర కార్యాలయం ప్రకటించింది. కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి సిఫారసుతో దామిశెట్టికి ఈ పదవి లభించింది. దామిశెట్టి ఎన్‌డిసిసి బ్యాంక్ డైరెక్టర్‌గా పనిచేశారు. రెడ్‌క్రాస్ జిల్లా ఉపాధ్యక్షుడుగా పనిచేస్తున్నారు. డిబిఎస్ కళాశాల కరస్పాండెంట్‌గా ఆయన వ్యవహరిస్తున్నారు. ఈ సందర్భంగా సుధీర్ మాట్లాడారు. తనకు ఈ పదవి కట్టబెట్టడం పట్ల ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఈ పదవి ఇవ్వడం కాపులకు ఇచ్చే గౌరవంగా భావిస్తున్నామన్నారు. రాష్ట్రంలో వైసిపి పార్టీ విజయబావుటా ఎగరేసేలా అహర్నిశలు పాటుపడతానని తెలిపారు.

## విద్యుత్ కాంతులతో శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి దేవస్థానం



**బిట్రగుంట, మార్చి 19 ప్రభాతవార్త** బోగోలు మండలం కొండబిట్రగుంట లోని శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా దేవస్థానాన్ని భారీ స్థాయిలో విద్యుత్ దీపాలతో అలంకరించారు. విద్యుత్ కటౌట్లు భారీ స్థాయిలో ఏర్పాటు చేశారు. దీంతో దేవస్థానం విద్యుత్ కాంతులతో అలరారుతుంది. విద్యుత్ కాంతులు భక్తుల్ని ఎంతగానో ఆకటుకుంటున్నాయి.

## నగరాభివృద్ధి నా బాధ్యత



**నెల్లూరు మార్చి 19, ప్రభాతవార్త-వైద్యం** నెల్లూరు నగరాన్ని అభివృద్ధి చేసే బాధ్యత నాదేనని తెలుగుదేశం పార్టీ మాజీమంత్రి పొంగూరు నారాయణ హామీ ఇచ్చాడు. మంగళవారం నగరంలోని 43వ డివిజనులో బాబుష్యూరిటీ-భవిష్యత్తుగ్యారెంటీ కార్యక్రమంలో నారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా దీవెనలతో రానున్న ఎన్నికల్లో టీడీపీ గెలవగానే మిగిలిపోయిన పనులన్నింటినీ పూర్తి చేస్తానన్నాడు. జెండా వీధిలో రోడ్లు చాలాచిన్నగా ఉన్నాయని వాటిని వెడల్పు చేస్తానన్నాడు. గతంలో నిర్మించని పార్కులు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, అన్నాక్యాంటీన్లు, ఎసీ బస్ షెల్టర్లుని తిరిగి ప్రారంభిస్తామన్నాడు. రానున్న ఎన్నికల్లో నగర ఎమ్మెల్యేగా నన్ను, నెల్లూరు ఎంపీగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని గెలిపించాలని కోరాడు. నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉదయగిరి తహశీల్దార్ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేసిన డ్వామా పీడి



**ఉదయగిరి, మార్చి19, ప్రభాతవార్త** మండలకేంద్రమైన ఉదయగిరిలోని తహశీల్దార్ కార్యాలయాన్ని డ్వామా పీడి వెంకటరావు ఆకస్మికంగా పర్యటించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉదయగిరి నియోజకవర్గ పరిధిలోని తహశీల్దార్లు, ఎంపిడివోలతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు లేకుండా పకడ్బంధీగా ఎన్నికలు నిర్వహించడానికి కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశామన్నారు. సిబ్బందికి కేటాయించిన సెంటర్లలో ఆయా సిబ్బందిని సమన్వయపరుచుకుని ఎన్నికలు సజావుగా నిర్వహించడానికి కృషిచేయాలన్నారు. రాష్ట్రంలో ఎన్నికల కోడ్ ఉన్నందున రాజకీయనాయకులకు సంబంధించిన ఫోటోలు కానీ, తదితర అంశాలను వెంటనే తొలగించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులకు శిక్షణ ఇస్తూ తదుపరి చర్యలు ఎన్నికలకు సిబ్బందిని సమాయుత్తం చేయాలని సూచించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉదయగిరి తహశీల్దార్ కె.నెహ్రూబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఎంసీసీను పారదర్శకంగా అమలు చేయాలి



**కోవూరు, మార్చి 19 ప్రభాతవార్త** : త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి ఎన్నికల కమిషన్, ఎన్నికల కోడ్ అమలు చేసిన విషయంలో ఎంసీసీను పారదర్శకంగా నిర్వహించేలా సంబంధిత అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని కోవూరు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జాయింట్ కలెక్టర్ సేధు మాధవన్ అన్నారు. స్థానిక ఈఆర్‌వో కార్యాలయంలో మంగళవారం ఆయన నోడల్ అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో బాధ్యతలు చేపట్టే ప్రతి ఉ ద్యోగి వారికి కేటాయించిన విధులు, బాధ్యతలను సక్రమంగా నిర్వహించేలా తగు చొరవ తీసుకోవాలన్నారు. అదేవిధంగా ఎన్నికల్లో అక్రమాలకు నిబంధనల ఉల్లంఘనకు అడ్డుకట్ట వేసేందుకు కేంద్ర ఎన్నికల సంఘం సి-విజిల్ యాప్‌ను ప్రవేశపెట్టిందని, ఈ విషయంపై కూడా అవగాహన పెంచుకోవాలన్నారు. అదేవిధంగా ఎన్నికల కోడ్ అమలవుతున్న నేపథ్యంలో ప్రభుత్వ కార్యాలయంలో కానీ, బయట ప్రాంతాల్లో కానీ ఎక్కడైనా రాజకీయ పార్టీలకు సంబంధించిన ప్లెక్సీలు, ఇతర పోస్టర్లు లేకుండా తగు చొరవ తీసుకో వాలన్నారు. ముఖ్యంగా రాజకీయ పార్టీలు కూడా ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగిలే సహకరిం చాల్సిన అవసరం ఉందన్నారు. నోడల్‌అధికారుల బృందం వచ్చిన ఫిర్యాదులను సకాలంలో పరిష్కరించేలా తగుచొరవ తీసుకో వాలన్నారు. ఈఆర్‌వో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎం. శ్రీనివాసులు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు ఉన్నారు.

## బుచ్చినగరంలో ఎన్నికల అధికారి తనీఖీలు



బుచ్చి మార్చి 19 ప్రభాతవార్త ఎన్నికల కోడ్ సందర్భంగా జిల్లా ఎంసిసి నోడల్ అధికారి కన్నమనాయుడు బుచ్చిరెడ్డిపాళెం మండలంలో తనీఖీలు నిర్వహించారు. ఎంసిసి అమలు చేయడంలో భాగంగా 72 అవర్స్ మద్యహ్నాం మూడు గంటలకి ముగియనందున ప్రవేటు ఆస్తులపై ఎక్కడ కూడా నిబంధలనకు వ్యతి రేఖంగా పోస్టర్లుగాని, బ్యానర్లుగాని, రాజకీయ నాయకుల పోటోలుగాని ఉండరాని ఆయన హెచ్చరించారు. ఎన్నికల నిబంధనలు కఠినంగా అమలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఎంపిడిఒ

## కాకర్ల సురేష్ మీద అసత్య ప్రచారాలు మానండి



**ఉదయగిరి, మార్చి19, ప్రభాతవార్త** మండలకేంద్రమైన ఉదయగిరిలోని టిడిపి కార్యాలయంలో టిడిపి లీగల్ సెల్ అధ్యక్షులు సందిరెడ్డి రామారావు విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని వైయస్సార్‌సీపీ పార్టీకిచెందిన కొంతమంది నాయకులు తెలుగుదేశం పార్టీ నాయకులమీద ముఖ్యంగా తెలుగుదేశంపార్టీ ఉదయగిరి నియోజకవర్గ అభ్యర్థి కాకర్ల సురేష్ మీద చేస్తున్న అనుచిత వ్యాఖ్యలు దురదృష్ట కరమన్నారు. రాజకీయాల్లో ఉండేవారు మాట్లాడేటప్పుడు తమ హావభావాలను హుందాగావ్యక్తపరుచుకోవాలని వ్యక్తిగత దూషణలు చేస్తూ దిగజారుడు రాజకీయాలు చేయకూడదన్నారు. ఉదయగిరికి రాజకీయంగా ఎవరు ఏమి చేయగలరో ఏమిచేస్తున్నారోప్రజలకు వివరించడంలో హుందాగా ఉండాలని చౌకబారు రాజకీయాలు చేసి ఎవరూ కూడా తమ స్థాయిని దిగజార్చుకోవద్దని కోరారు. తెలుగుదేశం పార్టీ నాయకులమీద ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలు నిరాధారమైనవని, రాబోయే ఎన్నికల్లో ప్రజలే వారికి బుద్ధి చెబుతారని ఆయన అన్నారు.

## శ్రీధర్‌రెడ్డితో భేటీ అయిన బీద రవిచంద్ర



నెల్లూరు మార్చి 19, ప్రభాతవార్త-వైద్యం తెలుగుదేశం పార్టీ రూరల్ నియోజకవర్గ శాసనసభ్యుడు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డితో, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర, మంగళవారం నగరంలోని కేవిఆర్ పెట్రోలు బంకు సమీపంలో ఉన్న రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో భేటీ అయ్యారు. సుమారు గంటన్నర సేపు రాజకీయాలపై చర్చించుకున్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి జన్ని రమణయ్య, జిల్లా అధికార ప్రతినిధి పఠాన్ సాబీర్‌ఖాన్, కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి, కొండూరు పాల్‌శెట్టి, కోడూరు కమలాకర్‌రెడ్డిలు పాల్గొన్నారు.







## శ్రీచెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాలకు అంకురారోహణం



**కలువాయి మార్చి 19 ప్రభాతవార్త** మండలంలోని కుల్లూరు గ్రామంలో వెలసియున్న శ్రీదేవి, భూదేవి సమేత శ్రీచెన్నకేశవస్వామి 17 వ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలలో భాగంగా మంగళవారం వైభవంగా అంకురార్పణ జరిగింది. ఈ సందర్భంగా విశ్వేక్‌సేనని పూజ, రక్షా బంధనం, అంకురారోహణం , తదితర పూజా కార్యక్రమాలను వేదపండితులు నిర్వహించారు. ఆనవాయితీగా పుట్టమన్నును మాదాసు గంగాధరం ,నళమ్మ దంపతులు సాంప్రదాయబద్ధంగా దేవస్థానం వద్దకు తీసుకొని వచ్చి అర్చకులకు అందజేశారు. ఈకార్యక్రమంలో మాదాసు యజ్ఞపవన్, గ్రామస్తులు మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు. అదే విధంగా నేడు శ్రీదేవి, భూదేవి సమేత చెన్నకేశవస్వామి వారి కల్యాణ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ సింగెల్ ట్రస్టు వెలిశెట్టి ప్రభాకర్, ఆలయ ప్రధానార్చకులు రామాచార్యులు, శ్రీధరాచార్యులు తెలిపారు.

## సంక్షేమ పాలన కొనసాగాలంటే జగనన్న సిఎం కావాలి- మేకపాటి



**వింజమూరు, మార్చి19, ప్రభాతవార్త** : రాష్ట్రంలో సంక్షేమ పాలన మరళా కొనసాగాలంటే త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో జగనన్న మరో దపా ముఖ్యమంత్రి కావాలని ఉదయగిరి నియోజకవర్గ వైసిపి అభ్యర్థి మేకపాటి రాజగోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం వింజమూరులోని బొమ్మరాజుచెరువు, సుజాతనగర్, జైభీం నగర్ , బిసికాలనీ, జిబికెఆర్ ఎస్టీకాలనీలో విజయసంకల్ప యాత్ర జోరుగా సాగింది. స్థానిక జైభీమ్‌నగర్‌కాలనీలో ఊరు ముఖద్వారం వద్ద మేకపాటికి పూలతో, బాండ్‌మేళాలతో , బాణాసంచాల మోతల నడుమ కాలనీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వంలో పేద ప్రజల సంక్షేమానికి, పేదల కుటుంబ ఆర్థిక ప్రగతి కోసం నేరుగా అర్హులకు అవినీతి లేని పథకాలను అందజేశారన్నారు. గ్రామ గ్రామంలో నేటికీ జగనన్న చేసిన అభివృద్ధి పనులు కన్పిస్తున్నాయన్నారు. రాష్ట్రంలో టిడిపి తన స్వప్రయోజనాలకోసం జనసేన, బిజెపి పార్టీలతో పొత్తులు పెట్టుకుందని , ప్రజలు ఈ విషయాన్ని గుర్తించి రానున్న ఎన్నికల్లో జగనన్న గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. గతంలో తెదేపా, జనసేన పార్టీలు బిజెపిని విమర్శించి నేడు బిజెపి శరణు కోరుతూ పొత్తు పెట్టుకోవడం చూస్తే రాష్ట్ర ప్రయోజనాలకొరకు కాకుండా వారి సొంత ప్రయోజనమన్న విషయాన్ని ప్రజలు గమనించాలన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రజల ఆశీర్వాదంతో ఉదయగిరి నియోజకవర్గం వైసిపి అఖండ విజయం సాధించేలాప్రతి ఒక్కరూ ఆదరించాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి సభ్యులు గణపం బాలకృష్ణారెడ్డి, సర్పం చ్ నల్లగొండ్ల సృజన, సొసైటీ చైర్మెన్ మలిరెడ్డి విజయకుమార్‌రెడ్డి, నీలం సంజీవరెడ్డి, మండల కన్వీనర్ రేవ నూరు శ్రీనివాసులురెడ్డి, మండల ఉపాధ్యక్షుడు ఆనంగి రమణయ్య, డిసిసిబి డైరెక్టర్ మద్దూరు లక్ష్మీప్రసా ద్‌రెడ్డి, ఎంపిటిసి సభ్యులు పల్లాల కొండారెడ్డి, యువ నాయకులు గణపం రమేష్‌రెడ్డి, సొసైటీ డైరెక్టర్ ఆనంగి రాజేష్, కాలేషా, రామిరెడ్డి, భోజనపు గోపి, ఎన్. బాలయ్య, నాగమణి, అంకినపల్లి నర్సింహారెడ్డి, సూరం వినోద్‌రెడ్డి, రాయుడు తదితరులు పాల్గొన్నారు.

## నిస్వార్థ సేవకుడు కాకర్ల




**వింజమూరు, మార్చి19, ప్రభాతవార్త** : ఉదయగిరి నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ అభ్యర్థి ,యువకుడు, నిస్వార్థసేవకుడు కాకర్ల సురేష్ అని తెలుగుదేశంపార్టీ రాష్ట్ర కార్యదర్శి , వెంకటగిరి పరిశీలకులు జెన్ని రమణయ్య పేర్కొన్నారు. మంగళవారం కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ కార్యాలయంలో ఉదయగిరి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్‌ను జెన్ని రమణయ్య కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయగిరి నియోజకవర్గానికి టిడిపి అభ్యర్థిగా కాకర్ల సురేష్ బరిలో నిలవడం ఎంతో ఆనందరకరమన్నారు. ఈప్రాంతం ఎంతో వెనుకబడి ఉపాధి లేక వలస బారిన పడుతున్న ఈప్రాంత ప్రజలకు కాకర్ల సురేష్ గడిచిన రెండేళ్ళ నుండి యువతకు ఉపాధి అందించి ఎంతగానో సేవలందించారన్నారు. ఇటువంటి సేవకుడు ఈ ప్రాంత నాయకుడయితే ఈప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. మాజీ ఎమ్మెల్యే బొల్లినేని వెంకటరామారావు, ఇతర మాజీఎమ్మెల్యేల సహాయ సహకారాలతో కాకర్ల విజయ ఢంకా మ్రోగిస్తారన్నారు. వైసిపి దళితుల వ్యతిరేక పార్టీ అన్నారు. వైసిపిని సాగనంపేందుకు దళితులంతా కంకణ బద్ధులై ఉండాలన్నారు. ఈకార్యక్రమంలో కాకర్ల సురేష్, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి ఉప్పుటూరు సుధీర్‌బాబు, తెదేపా ఎస్సీ సెల్ కన్వీనర్ గంగపట్ల వెంగయ్య, కావలి ప్రభాకర్ , తిరుపతయ్య, శెట్టిపల్లి మధు తదితరులు పాల్గొన్నారు.